

భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శనివారం 17 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2



ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ



భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

సాంస్కృతిక వారసత్వానికి, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యతను చాటే పండుగ మహిళలందరూ సమిష్టిగా చేరి బతుకమ్మ ఆడటం వల్ల సమాజంలో సాంఘిక ఐక్యత మరింత బలపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు విశిష్టమైన పేర్లతో వేడుకలు జరుపుకుంటారని, ఇందులో భాగంగా ఆరవ రోజు ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునుగు, బంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో వేడుకలు జరుపుకోవడం కన్నుల పండుగగా ఉంద న్నారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ మహిళా అది ,కారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. నిమజ్జన ప్రాంతాల్లో తగిన జాగ్ర త్తలు బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు మరియు వాగుల వద్ద మహిళలు తగిన జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ కోరారు. జిల్లా వ్యాప్తంగా నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్లినో ఎదుర్కొనేందుకు సిద్ధం ప్రస్తు త పరిస్థితులలో వ్యవసాయ రంగానికి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని, పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని కోరుకుం టున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం ఎదురయ్యే అవకాశం ఉన్నందున, దానిని ధీటుగా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా చర్యలు ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పరిగణ నలోకి తీసుకుంటూ ముందుకెళ్తున్నామని వివరిం చారు. భవిష్యత్తులో అందరికీ మంచి రోజులు రావాలని, ప్రజలందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈవో శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, పరిశ్రమల శాఖ జీఎం భారతి, డిఐఈఓ సులోచన రాణి, డీఎస్సీడీఓ లత, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యూవో నరసింహారావులతో పాటు మహిళా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మహా చండీహోమంలో పాల్గొన్న కొప్పుల వేణారెడ్డి దంపతులు



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగ ుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో,మహాచండీ హోమ ంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వేద మంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ నిర్వహించిన పూజా కార్యక్ర మాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన జగన్మాతను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, విద్యా విజ్ఞానాలతో వర్ధిల్లాలని కొప్పుల వేణారెడ్డి గారి దంపతులు ఆకాంక్షించారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి శమీ పూజల్లో పాల్గొనండి



భానుపురి/సూర్యాపేట

అక్టోబర్ 20 మంగళవారం విజయదశమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో జరుగు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి ఆయన నివాసం లో ఆహ్వాన పత్రిక అందజేశారు. అందజేసిన వారిలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, సోమ శ్రీశైలం, ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు, కమిటీ సభ్యులు చింత వెంకన్న లు కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది....

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు





భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం మహిళా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, చిన్నారుల సమక్షంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ. ఉత్సవాలను ప్రారంభించి, మహిళా పోలీసు సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మహిళా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకలని, ఇలాంటి వేడుకలు సిబ్బంది మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత పెంపొం దిస్తాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని, పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ సంతోషంగా జీవిం చాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహ దపడతాయని పేర్కొన్నారు. మహిళా పోలీసు సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదా యబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకు న్నారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడంతో జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి బతుకమ్మ, విజయ దశమి పండుగ శు భాకాంక్షలు. అందరూ సంతో షంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమం నందు అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డిఎస్పి నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, మహిళా సూపరింటెండెంట్ లు సబితా రాణి, శ్రీదేవి, మహిళా ఎస్ఐ లు ఝాన్సీ రాణి, తేజస్విని, మహిళా సిబ్బంది అరుణ, కవిత, జ్యోతి, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సంఘం సభ్యులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సంతోషిమాత దేవాలయం లో మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక పూజలు









భానుపురి/సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అక్టోబర్ 20 న విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శమీ పూజ కార్యక్రమం నకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా దేవాలయ అర్చకులు బ్రాహ్మణ ఆశీర్వచనం అందజేయగా, కమిటీ సభ్యులు సన్మానించారు. మున్సి పల్ కమిషనర్ వెంట జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, వెంకటేశ్వర్లు దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి ముర ళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు ఉత్సవ నిర్వ హకులు గోపారపు రాజు, అర్చకులు బట్టారం వంశీ కృష్ణ శర్మ, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదిత రులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన సంతోషి మాత









భానుపురి/సూర్యాపేట కల్చరల్

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 6వ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషి మాత అమ్మవారు శ్రీ సరస్వతి దేవి గా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సరస్వతి మాతకు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాతలకు దీక్షా పూజలతో పాటు చండీ హోమం రుద్ర హోమం నిర్వహించారు. శ్రీ సరస్వతి మాత అలంకార భక్తులకు సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ నిర్వహించారు. మంగళ నిరాజనం మంత్రపుష్పాలతో అమ్మవారిని కీర్తి పాటలు పాడారు. మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి లలితా పారాయణం నిర్వహించారు. మూలా నక్షత్రం సరస్వతి దేవి అలంకరణ సందర్భంగా ఉదయం అక్షరాభ్యాసములు, సాయంత్రం విద్యార్థిని విద్యార్థుల విద్య అభివృద్ధికై సరస్వతీ పూజలు నిర్వహించారు, శుక్రవారం కావడంతో ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం పోయడం, మంగళ హారతులు, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షులు బెలిదే అశోక్,సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య, ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు సభ్యులు ముదిరెడ్డి లింగారెడ్డి, బ్రాహ్మణపల్లి దేవి దత్తు అలంకరణ భక్తులు మనసాని రామమూర్తి, వేంశెట్టి మధు, సోమా ధనంజయ్ ,తంతెనపల్లి వెంకన్న, దోసపాటి ఉపేందర్ , బత్తుల దశరథ,కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, కనకరత్నం, పల్లవి, కవిత, స్వాతి, మంత్రాల పద్మ,ప్ర భావతి, తులసి, కంచర్ల లీల, పాటి రమేష్ రెడ్డి, వనజ,గాయం శ్రీదేవి, తల్లాడ కృష్ణమూర్తి, చింతా వెంకన్న,గుండా సువర్ణ, శోభ, రమాదేవి,అర్చకులు అశోక్ మిశ్రా, రాఘవాచార్యులు, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక పూజలు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత్ రెడ్డి దంపతి సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ర్యాలీ

భానుపురి/సూర్యాపేట



మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఏకం కావాలి. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సమైక్య తను చాటుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పిం చేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈగల్ టీం గుజరాత్ రాష్ట్రానికి ర్యాలీగా బయలుదేరింది. ఈ ర్యాలీలో భాగంగా సూర్యాపేట జిల్లాకు చేరుకున్న ఈగల్ టీం పోలీసు బృందానికి సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనతో పాటు జాతీయ ఐక్యత, సమగ్రతను చాటడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ బృందం గుజరాత్ రాష్ట్రంలోని సబర్మతి నది తీరంలో ఈ నెల 31వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననుంది. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంతో పాటు డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలిం చేందుకు ప్రభుత్వ శాఖలు, పోలీసు యంత్రాంగం, యువత, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు.,డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. యువత భవిష్యత్తును కాపాడండి.. జాతీయ ఐక్యతను చాటండి.

భక్తిశ్రద్ధలతో సరస్వతీ మాత పూజ, హోమం





-నరసరావుపేట, ఖమ్మం నుంచి తరలివచ్చిన భక్తులు

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో 24 వ వార్డులో గల శ్రీ కార్యసిద్ధి సీతారామ మందిరం లో సరస్వతీ మాతకు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహిం చారు. దేవాలయ గౌరవ ఆధ్యాత్మిక సలహాదారు శేషభట్టర్ అప్పలాచార్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 50 నుంచి 60 మంది భక్తులు పాల్గొన్నారు. స్థానికులతో పాటు నరసరా వుపేట, ఖమ్మం ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చక స్వామి పల్లాపోలు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా విధులు నిర్వహించారు. సరస్వతీ మాత అనుగ్రహం కోసం భక్తులు ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొన్నారు.ఉదయం ప్రారంభ మైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాయంత్రం కూడా కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తిపూర్వక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు మీసాల పుల్లయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన వట్టే జానయ్య యాదవ్

భానుపురి సూర్యాపేట రూరల్



సూర్యాపేట రూరల్ మండలం బాలెంల గ్రామానికి చెందిన గుర్రం సైదులు, ఆలకుంట్ల నాగరాజు ఉదయం వాకింగ్ కు వెళ్లిన సమయంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో డీసీఎం వాహనం ఢీకొనడంతో గుర్రం సైదులు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ఆలకుంట్ల నాగరాజును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నాగరాజు సైతం మృతి చెందారు.ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ విషాదకర ఘటన గురించి తెలుసుకున్న బీసీ ఉద్యమ నాయకులు వట్టే జానయ్య యాదవ్ సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇద్దరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బుల్లెట్ ట్రైన్ లక్ష్యంగా ఉద్యమం కొనసాగిస్తాం

భానుపురి/సూర్యాపేట టౌన్

జాతీయ రహదారి 65 సమాంతరంగా సూర్యాపేట మీదగా బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు ఎన్ని ఉద్యమాలకైనా సిద్ధమని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం 64వ రోజు దీక్షలో పాల్గొని వారు మాట్లా డారు. కేంద్ర ముం దుగా ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ కొనసా గించడం లక్ష్యంగా సూర్యాపేట జిల్లా ప్రజలతో పాటు జాతీయ రహదారి 65 పట్టణాల ప్రజలతో మమేకమై ఉద్యమాలు కొన సాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ దీక్షను విరమింప చేసేందుకు సాయంత్రం రాజ్ న్యూస్ జిల్లా సీనియర్ రిపోర్టర్ శ్రీరాముల కృష్ణ దీక్షలో పాల్గొన్న వారికి శీతల పానీయాలు అందజేసి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు వనిత, చల్లపల్లి నరసింహ,ఎర్కచర్ల శోభారాణి, మామిడి శెట్టి అంజయ్య , సుగుణమ్మ,చిల్లం చర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.